## సమానత్వసిద్ధాంతం మీకు వర్తించదా: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మహిళలను, మైనర్లను బానిసలుగా చూస్తున్నారని ఆరోపణ

సత్ఫలితాలను ఇస్తున్న ఆపరేషన్ చేయూత..

నలుగురు దళ సభ్యుల లొంగుబాటు



2లో

ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 13 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5



# అటువైపు చూస్తే... అంతే సంగతి..!

2లో

బార్డర్ దాటితే బాదుడే..

బరితెగిస్తున్న ఇసుక మాఫియా..

అధికారులనే తరిమికొట్టిన వైనం..

శృతిమించక ముందే కట్టడి చేయాలి..

పెద్దపల్లి ఇసుక ర్యాంపులో ఆగని దందా..

అది పచ్చని అటవీ ప్రాంతం, అందులో గలగల పారే గోదావరి నది.. ప్రకృతి సోయగాల నడుమ పచ్చని పంట పొలాలు.. అక్కడ అప్పుడప్పుడు గోదారి తన ఉగ్రరూపం దాల్చడంతో కొట్టుకు వచ్చిన ఇసుక మేటలు అవి తీసుకునేందుకు ప్రభుత్వ అధికారుల అనుమతులు.. ఇందుకుగాను గ్రామ సభను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పెద్దపల్లి సొసైటీ ఇసుక క్వారీకి అనుమతులు ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఆ ఇసుక ర్యాంపు వైపు చూడాలంటేనే అధికారులకు ముచ్చమటలు పడుతున్నాయట.! బినామీ కాంట్రాక్టర్లు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొలిపి బార్డర్ దాటి ఇసుక ర్యాంపు వైపు ఎవరైనా వస్తే దాడులు చేయండి అంటూ ఒక అనధికారిక అల్టిమేట్ జారీ చేశారని చర్చ జరుగుతుంది.

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



# రాత్రింబవళ్లు మత్తులో... జోగుతున్న గ్రామాలు

■ దుమ్ముగూడెం, ప్రజాజ్యోతి

నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు..

ఎన్నికల కోడ్ బెల్ట్ షాపులకు వర్తించదా.

బెల్ట్ షాపులకు అండగా వైన్ షాప్ నిర్వాహకులు

చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు...

2లో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో భారీగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. అత్యధిక శాతం యువకులు మద్యానికి బానిసలుగా మారుతున్నారు. ప్రధాన సెంటర్లలో నడిరోడ్డుపై ఇళ్ల సందుల్లో మద్యం సేవించి విచక్షణ కోల్పోతూ గొడవలకు దిగుతూ దాడులు చేసుకుంటున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు.

# అటువైపు చూస్తే అంతే సంగతి...

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వ్యవహారమంతా బయటికి రాకుండా ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గుత్తేదారులు గోదావరి గుండెల్లో తూట్లు పొడుస్తున్నారు. భారీ యంత్రాలతో ఇష్టానుసారంగా గోదా వరిని తోడేస్తూ తమ అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తు న్నారు. నెల రోజుల క్రితం ర్యాంపును పరిశీలించ డానికి సంబంధిత అధికారులు అక్కడికి వచ్చిన వారిని ర్యాంపు లోనికి పోనివ్వకుండా నిలువరించారట.. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని అధికారులు ఓ చెట్టు కింద కూర్చొని కొద్దిసేపటికి అక్కడినుండి వెళ్లిపోక తప్పని పరిస్థితి ఏర్ప డింది. దీన్ని బట్టి చూస్తే ఆ ప్రాంతంలో ఇసుక మాఫియా ఆగడాలు ఎంత శృతిమించుతున్నాయో అర్థమవుతుంది.



### రెచ్చిపోతున్న ప్రైవేటు సైన్యం..

పెద్దిపల్లి ఇసుక ర్యాంపు అక్రమాలకు ఆలవాలంగా మారింది. సొసైటీ సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి ఉపాధిని కొల్లగొట్టిన బినామీ కాంట్రాక్టర్ తన అనుయాయులతో ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పరచుకొని ఇసుక ర్యాంపు లోకి ఎవరు రాకుండా అడ్డుకుంటున్నాడు. తెగించి ఎవరైనా అధికారులు గానీ, విలేకరులు గానీ వస్తే దాడులు చేయడానికి సైతం వెనకాడడం లేదు. స్థానికులు సైతం అటువైపుగా వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. ఎవరు పట్టించుకోకపోవడంతో బినామీ కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాటగా తన అక్రమాలను కొనసాగిస్తున్నాడు. ఇసుక ర్యాంపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా పగలు రాత్రి తేడా లేకుండా గోదావరి మధ్యలో హద్దులు దాటి భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రిపూట తవ్వకాల కోసం ర్యాంపు వద్ద కిలోమీటర్ పరిధిలో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసిన బినామీ కాంట్రాక్టర్ తన ప్రైవేటు సైన్యాన్ని ర్యాంపు చుట్టుపక్కల కిలోమీటర్ పరిధిలో కాపలాగా ఉంచుతున్నాడు. రాత్రి అయినా పగలైనా ఎవరు ర్యాంపు లోకి వెళ్లాలన్నా ప్రైవేట్ సైన్యం అడ్డుకుంటున్నారు. పెద్దిపల్లి ఇసుక ర్యాంపు ఏమైనా నిషిద్ధ ప్రాంతమా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వేళ ఇసుక తవ్వకాలు ఏమిటని మండిపడుతున్నారు. కాగా ఆన్లైన్లో నమోదు చేసుకొని ర్యాంపు వద్దకు వచ్చిన లారీల వద్ద అదనంగా బినామీ కాంట్రాక్టర్ 3వేలు రూపాయలు వసూలు చేస్తున్నారని సమాచారం. ఈ మూడువేల రూపాయలలో టీఎస్ఎండిసి, మైనింగ్ అధికారులకు కూడా వాటాలు ఇవ్వాలని చెప్పుకొస్తున్నారు. ఇదే నిజం కాకపోతే అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పెద్దిపల్లి ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమాలపై కొరడా ఝుళిపించాలని గిరిజన సొసైటీ సభ్యులకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

---

## సమానత్వ సిద్ధాంతం మీకు వర్తించదా..

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**చర్ల, 12 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**

సమానత్వ సిద్ధాంతం కోసం పోరాడుతున్నామని చెప్పే మావోయిస్టులు తమ పార్టీలో ఆ సిద్ధాంతం అమలవుతుందా లేదా అని ఆత్మ విమర్శ చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా మావోయిస్టు పార్టీలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యల వల్ల కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియని వయసులో మావోయిస్టు పార్టీలో చేరి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని స్వార్థ ప్రయోజనాల కోసం వారిచేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ఆడ మగ సమానత్వ సిద్ధాంతాలను వల్లించే మావోయిస్టులు తమ పార్టీలో ఆ సిద్ధాంతం అమలు అవుతుందా లేదా అని ప్రశ్నించుకోవాలని అన్నారు. పెత్తందారీ వ్యవస్థ పై ప్రశ్నించే మావోయిస్టు నాయకులు కింది స్థాయి దళ సభ్యులతో వ్యక్తిగత పనులు ఎందుకు చేయిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో తెలంగాణ చతిస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలో జరిగిన ఎన్కౌంటర్లలో మృతి చెందినది మావోయిస్టు పార్టీలో కింది స్థాయిలో పనిచేసే వారేనని, నాయకులు క్షేమంగానే ఉన్నారని గుర్తు చేశారు. కనీసం ఓటు హక్కు కూడా రాని మైనర్ బాల బాలికలను దళంలోకి చేర్చుకుంటూ వారితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తున్నారని అన్నారు. గ్రామాలలో వచ్చే చిన్న చిన్న సమస్యలను తీర్చుకోవడానికి దళంలో చేరి అగ్రనాయకత్వం చెప్పిన పనులు చేస్తూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పెద్ద పెద్ద కేసులు నెత్తిన వేసుకుంటున్నారని అన్నారు. లొంగిపోవడం, అరెస్ట్ కావడంలో తేడాను సవివరంగా తెలిపారు. కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితం గడపాలనుకునే మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవడానికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల ప్రోత్సాహకాలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు పార్టీ దళ సభ్యులు మడివి కృష్ణ, పూనెం అడమయ్య, వెట్టి బీమా లకు ఎస్పీ నగదు ప్రోత్సాహకాలతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి ఈ కార్యక్రమంలో నలుగురు దళ సభ్యులు లొంగిపోయారు వీరిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు. వీరికి తక్షణ సహాయం కింద 5000 రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. అనంతరం మావోయిస్టు దళ సభ్యుల కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు వారికి ఆప్యాయంగా కొసరి కొసరి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి సాయి మనోహర్, భద్రాచలం ఎ-ఎస్పి పరితోష్ పంకజ్, సిఆర్పిఎఫ్ 51 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్, చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రమేష్ అశోక్ రెడ్డి ముత్యం రమేష్, చర్ల ఎస్ఐలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన ఎస్పీ

చర్ల మండల పరిధిలోని పలు ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు మండలంలోని వ్యాపారస్తులు, ప్రజలు మేము సైతం అంటూ ముందుకు వచ్చి పోలీస్ వారికి అందించిన 9,50,000 లతో మండలంలో 54 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించిన కమాండ్ కంట్రోల్ ను చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ కమాండ్ కంట్రోల్ రూమును జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఓ ఎస్ డి సాయి మనోహర్, ఎఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటుగా, రహదారులపై జరిగే ప్రమాదాల గురించి సమాచారం కోసం తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులకు ప్రజలకు కృతజ్ఞత తెలిపారు. ఇకపై చర్ల మండలం మొత్తం నిఘా నేత్రాల పర్యవేక్షణలో ఉంటుందని ఆయన తెలిపారు.

---

## రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్న గ్రామాలు

**దుమ్ముగూడెం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో భారీగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. అత్యధిక శాతం యువకులు మద్యానికి బానిసలుగా మారుతున్నారు. ప్రధాన సెంటర్లలో నడిరోడ్డుపై ఇళ్ల సందుల్లో మద్యం సేవించి విచక్షణ కోల్పోతూ గొడవలకు దిగుతూ దాడులు చేసుకుంటున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు.

### వైన్ షాపుల్లో దొరకని మద్యం, బెల్టు షాపుల్లో లభ్యం:

మద్యం బాబులు కోరుకునే బ్రాండ్లను వైన్స్ నిర్వాహకులు తెలివిగా బెల్ట్‌షాపులకు మళ్లిస్తూ డిమాండ్‌లేని బ్రాండ్లను వైన్స్‌లలో విక్రయిస్తూ రెండువైపులా ఆర్జిస్తున్నారు. డిమాండ్‌లేని బ్రాండ్ విక్రయించి కంపెనీ సేల్స్‌మెన్ల నుంచి అదనంగా లబ్ధి పొందుతున్నారు. మరోవైపు డిమాండ్ ఉన్న సరుకునే బెల్ట్‌షాపులకు వేసి ప్రతి క్వార్టర్‌పైన ఎమ్మార్పీకి అదనంగా రూ. 20 వసూళ్లు చేస్తున్నారు. ఇక బెల్ట్‌షాపు నిర్వాహకులు ప్రతి క్వార్టర్‌పైన రూ. 50 నుంచి రూ. 60 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఎమ్మార్పీపై వైన్స్ డీలర్లు అదనంగా రూ. 20 బాదుతుండగా బెల్ట్‌షాపు నిర్వాహకులు మరో రూ. 30 నుండి రూ. 40 అదనపు భారం మోపుతున్నారు. మొత్తంగా ఒక క్వార్టర్ బాటిల్‌పై మద్యం ప్రియులు రూ. 50 నుంచి రూ. 60 వరకు చెల్లించుకుంటున్నారు. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు అదనంగా మద్యం ప్రియుల నుంచి డీలర్లు, బెల్ట్‌షాపుల నిర్వాహకులు పిండేస్తున్నారు. కోరిన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేవు, వాటిని వెంటనే వైన్ షాపులో ఏర్పాటు చెయ్యాలని అలా చేయటం వలన సామాన్య ప్రజలపై భారం తగ్గుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. యువకులను మంచి మార్గాల్లో నడిపించాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ ఖజానానే నింపుకోవడమే లక్ష్యంగా విచ్చల విడిగా వైన్ షాపులను, బెల్ట్ షాప్ లను ప్రోత్సహించటంతో యువత మద్యపానానికి అలవాటు పడి వారి నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను తొలగిస్తానమని, హామీ ఇచ్చినప్పటికీ గ్రామాల్లో అమలు కావడం లేదు. ఎప్పటికప్పుడు నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో వైన్ షాపు యజమానులు రాజ్యమేలుతున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించక పోతే తమ జీవితాలు బజారున పడే అవకాశం ఉందని మహిళలు వాపోతున్నారు. 24 గంటలు బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటం వలన తమ ఇంటి మగవారు తాగి ఏ సమయంలో ఇంటికి వస్తారో, వచ్చి ఏమి చేస్తారోనని దిక్కుతోచని పరిస్థితుల్లో బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నామని మహిళలు వాపోతున్నారు. ఈ విషయంపై బెల్ట్ షాప్ యజమానులను ప్రశ్నించగా వారు మీకు చేతనైంది చేసుకోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. సిండికేట్ నిర్వాహకులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు చుట్టుపక్కల మండలాల్లో దాడులు నిర్వహిస్తున్నా దుమ్ముగూడెం మండలంలో ఎందుకు దాడులు నిర్వహించడం లేదని మహిళా సంఘాల వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి వైన్ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని అలాగే మండలంలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### ఎక్సైజ్ శాఖ వారు ఎప్పుడు పని మొదలు పెడతారని ఎదురుచూస్తున్న మండల ప్రజలు

సిండికేట్, బెల్ట్ షాపులపై గత 2నెలల నుండి సోషల్ మీడియాలో అనేక కథనాలు వచ్చాయి. కానీ పాల్వంచ, వైరా, భద్రాచలం మండలాల్లో చర్యలు చేపట్టిన అధికారులు దుమ్ముగూడెం మండలంలో చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలం అవుతున్నారో ఎవరికి అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఈ అక్రమ బెల్ట్ షాపులు, సిండికేట్ నిర్వహకులపై చర్యలు తీసుకొని ప్రజల సొమ్ము కి గండి పడకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్ర మత్తులో నుంచి మేలుకొని అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న సిండికేట్ నిర్వాహకులకు పై కేసుల నమోదు చేసి ఫైన్ లు విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

*మణుగూరు/అశ్వాపురం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి*



మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,మొండికుంట గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గా ఐదు సంవత్సరంలో పదవీకాలంలో తను చేసినటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు సామాజి క మాధ్యమాల్లో కొంత మంది తెర వెనుక ఉండి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. శుక్రవారం తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ తన ఐదు సంవత్సరముల గ్రామపంచా యతీ పరిపాలనా కాలంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామపంచాయతీని రాబోయే తరాలకు అన్ని రకాలుగా ఉపయోగపడేటట్లుగా తీర్చిదిద్దానని తెలిపారు. గ్రామపంచాయతీ పరిపా లన అంటే వీధిలైట్లు మంచినీళ్లు ఇవ్వడం కాదు అని, గ్రామ ప్రజల కనీస అవసర సౌకర్యాలు తెలుసుకొని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేశానని తెలిపారు. గ్రామ పంచాయతీలో ప్రజల సౌకర్యార్థం శీతల శవపేటికను వైకుంఠ రథాన్ని దాతల సహకారంతో అందరికీ అం దుబాటులో ఉంచాను అన్నారు. పంచాయతీ అభివృద్ధి దృష్ట్యా పరిపా లన సౌలభ్యం దృష్ట్యా గ్రామపం చాయతీకి ప్రభుత్వ స్థలం ఉండాలని గ్రామపంచాయతీలో నిర్మించినటు వంటి పల్లె ప్రకృతి వనం బృహత్ పల్లె ప్రకృతి వనం క్రీడా ప్రాంగణం గ్రామ పంచాయతీకి ల్యాండ్ బ్యాంక్ గా అందించానని అన్నారు. అన్ని రకాలు గా గ్రామపంచాయతీ భవనాన్ని ఆధునికరించానని, వైకుంఠధామాన్ని అద్భుతంగా నిర్మించానని డంపింగ్ షెడ్డు నిర్మించానని తద్వారా గ్రామ పంచాయతీకి కూడా తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ద్వారా ఆదా యం వస్తుందని గ్రామానికి నర్సరీ ఏర్పాటు చేశానని ఇవే కాకుండా గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు అన్ని రకాలుగా తీసుకు వచ్చానని , గ్రామంలో ప్రజల చిరకాల కోరికగా ఉన్నటువంటి గుడిని కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.. గ్రామపంచాయతీ నిధులు చేసిన పనులకే చెల్లించామని ప్రతిదానికి ఎంబి రికార్డు ఆడిట్ రిపోర్టు, పంచాయతీ తీర్మానం లేకుండా ఏ కార్యక్రమం చేయలేదని తెలిపారు. కొంతమంది తెలిసి తెలియని అవగాహన లోపంతో విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. చేతనైతే అభివృద్ధిలో పోటీ పడండి కానీ ఇటువంటి దుష్ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, అంతేగాని కొంతమంది లాగా స్వార్ధ బుద్ధితో రాజకీయంలోకి రాలేదని తెలిపారు. ఇలాంటి అసత్య ప్రచారాలకు భయప డేది లేదని చివరి వరకు ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉంటానని ఆయన అన్నారు. నా రాజకీయ జీవితంలో సొసైటీ చైర్మన్గా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉన్నటువంటి పదవీ కాలంలో నేను చేసినట్టే అభివృద్ధి కళ్ళముందే కనపడుతుందన్నారు. మీరెన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజల విజ్ఞులని మీలాగా అజ్ఞానులు కాదని, పంచాయతీ అభివృద్ధిని చూసి మన గ్రామ పంచాయతీ వాస్తవ్యులు ఇతర దేశాలలో ఉన్నా ఇతర రాష్ట్రా లలో ఉన్నా విరివిగా విరాళాలు ఇచ్చి ఈ పాలకవర్గం పదవీకాలంలో అయితేనే మేము ఇచ్చిన విరాళం సద్వినియోగమైతదని భావించి అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని కానీ ఇక్కడ ఉన్న కొంతమందికి అభివృద్ధి కళ్ళకు కనబడట్లేదని ఆవేదన చెందారు. ఇటువంటి అసత్య ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని చేతనైతే అభివృద్ధిలో పోటీ పడాలని, లేకపోతే న్యాయపరంగా ఇబ్బందులు పడతారని హెచ్చరించారు.

# టిఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశం



*దుమ్ముగూడెం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి*

దుమ్ముగూడెం, మండలం లక్ష్మీ నగరం గ్రామం లో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. తెల్లం వెంకట్రావు మారిన, క్యాడర్ మాత్రం బారాసా లోనే ఉన్నారని తెలిపారు . గతంలో ఎంపీ గా పని చేసిన బలరాం నాయక్, సీతారం నాయక్ రాష్ట్ర అభివృద్ధికి నయాపైసా తేలేదని విమర్శించారు. మెహబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత హయాంలో నిధులు మంజూరు ఐతే, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్షకు పాల్పడుతున్న రని ఆరోపి చారు.. బారాస ఎంపీ అభ్యర్థి కవిత ను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కరువు, కరెంట్ కష్టాలు తెచ్చిందని, విమర్శించారు.. సీతారం నాయక్, బలరాం నాయక్ ఇద్దరు ఔట్ డేట్ నాయకులు అని విమర్శించారు. భద్రాచలం మన్యం ప్రాంతానికి 350 కోట్లతో త్రీ ఫేజ్ కరంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే నని అన్నారు.

# పేద విద్యార్థులకు చెక్కుల పంపిణీ



*మణుగూరు రూరల్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

మణుగూరు మండల కమ్మ మహాజన సేవ సంఘం ఆధ్వర్యంలో ముగ్గురు ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 10000 (పది వేలు) రూపాయలు చొప్పున కమ్మ సేవ సంఘాల సమాఖ్య తెలంగాణ వారి సహకారంతో స్కాలర్ షిప్ చెక్కులను శుక్రవారం మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కమ్మ సంఘాల సమాఖ్య – తెలంగాణ వారిచే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తూ చేయుతనిస్తున్నారని ఇటువంటి అవకాశములని పేద విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇస్తూ చేయుతనిస్తు నందుకు లబ్ధిదారులు కృత్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామంలోకి కొత్త వ్యక్తులను రానివ్వద్దు: సీఐ సతీష్



*మణుగూరు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

పగిడేరు పంచాయతీ విప్పల గుంపు వలస ఆదివాసి గ్రామంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్ వారి సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం పర్యటించారు. గత నెల రోజులుగా తెలంగాణ సరిహద్దు ఛత్తీస్గడ్ లో జరుగుతున్న మావోయిస్టు కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారం కోసం మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటం కొరకు ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ గ్రామంలో నివసిస్తున్న ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి సాంఘిక శక్తులను కొత్తవారిని గ్రామాల్లోనికి రానీయకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు . గ్రామ ప్రజలకు ఎటువంటి సహాయం కావాలన్నా మణుగూరు పోలీస్ వారిని సంప్రదించాలని చెప్పి నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్ఓ టు జిఎం మర్యాదపూర్వకంగా కలిసిన ఏఐటీయుసి నాయకులు

*మణుగూరు రూరల్ ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కమిటీ ఏఐటీయుసి నాయకులు మణుగూరు ఏరియాకి ఎస్ఓ టు జిఎం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్యామ్ సుందర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ వై రాంగోపాల్ మరియు బ్రాంచ్ నాయకత్వం వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కామ్రేడ్ జి పుల్లారావు ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్ షేక్ సుభాని. బి సురేందర్ రావు, నంబూరు శ్రీనివాసరావు, రాజశేఖర్, ఎస్ శరత్, శరత్ పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి



*ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

ఇల్లందు పట్టణం, మండలంలో గత కొన్ని ఏళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని శుక్రవారం జర్నలిస్టులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం కావాలి

*టేకులపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*




రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రామచందర్ పిలుపు నిచ్చారు. అఖిల భారత కిసాన్ సభా కౌన్సిల్ నిర్ణయాల్లో భాగంగా ఏప్రిల్ 11న ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న అఖిలభారత కిసాన్ సభ జాతీయ ఉద్య మాల్లో అగ్రభాగాన నిలిచి పోరాడుతున్న నాయకులు రైతులను సమీకరించి పాలకులకు వ్యతి రేకంగా ఆయా సంస్థానాలలో ఉన్న ఫ్యూడల్ రాజులకు వ్యతిరేకంగా రైతన్న నిలి చి నిరుపేదలకు భూమిని పంచిపెట్టడంలో వామపక్ష భావాలున్న జాతీయ ఉద్యమ నాయకులు భారతీయ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం చరితాత్మకమైన పాత్రను నిర్వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, నాగేశ్వరరావు, సోమన్న, భద్రయ్య, నరేందర్, మోతిలాల్ పాల్గొన్నారు.

# తాటి ముంజ.. భలే మజా...!

**-వేసవి తాపానికి ఉపశమనం**

**-మార్కెట్‌లోకి వస్తున్న తాటి ముంజలు...!**

**-ఆరోగ్యానికి ఎంతో మేలు**

**ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:**

తాటి ముంజలనగానే నోట్లో నీళ్లూరుతాయ్... వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈమండే ఎండల్లో చల్లని ముంజలు తింటే ఆ మాజానే వేరు. వేసవి తాపానికి ఉపశమనం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఒకప్పుడు పల్లెల్లో పుష్కలంగా దొరికే తాటి ముంజలు ప్రస్తుతం పట్నాల్లో సైతం లభిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్ లోకి వచ్చేశాయ్. నగరాలు, పట్టణాల్లో రహదారుల వెంబడి కుప్పలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. లేత ముంజలు రూ. 20 ఒకటి, ముదిరినవి రూ. 25 రెండు చొప్పున విక్రయిస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే చాలు పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా తెల్ల తెల్ల ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ కనిపిస్తాయి.. నోరూరిస్తాయి... తెలంగాణలో తాటి కల్లు ఎంత ఘనమో, తాటి ముంజలు అంతే ఘనమే. తాటి ముంజలకు అంతర్జాతీయగాను పేరుంది. "ఐస్ ఆపిల్స్" అంటూ ఆపిల్ పండ్లకు సరిసమానమైన స్థానం ఇచ్చారు. తాటి ముంజల్ని తాటికన్నులు అని అంటారు. పోషకాల్లో మేటి అయిన ముంజల ముచ్చట్లు.



**తక్షణ ఎనర్జీ...!**

వేసవి అంటేనే మండే ఎండలు. భానుడి ప్రతాపం నుంచి బయట పడేందుకు రకరకాల దారులు వెతుకుతుంటారు. కడుపులో చల్లచల్లగా ఎం వేద్దామా అని ఎదురు చూస్తుంటారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఓ చక్కటి పరిష్కారం తాటి ముంజలు. వీటిలో నీటి శాతం పుష్కలం. నాలుగు ముంజలు గుటుక్కుమనిపిస్తే డీ హైడ్రేషన్ సమస్యే ఉండదని నిపుణులు తేల్చారు. అదనంగా తక్షణ ఎనర్జీ...!



**తాటి ముంజెల వల్ల మేలు అంతా ఇంతా కాదు.**

మన దాహార్తిని తీర్చి, శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. ఎన్నో పోషకాలను అందిస్తాయి. తాటి ముంజల్లో విటమిన్-బి, ఐరన్, కాల్షియం పుష్కలం. వీటిలోని నీరు అధిక బరువు సమస్యను పరిష్కరించడంలో సాయ పడుతుంది. వికారం, వాంతులు వంటి లక్షణాలు ఇబ్బంది పెడుతున్నప్పుడు తాటి ముంజల్ని తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కొంతమందికి ఎండాకాలం మొహం మీద పొక్కులు వస్తుంటాయి. ముంజల్ని కనుక తింటే ఆ ఇబ్బంది ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. తాటి ముంజలకు ఔషదగుణం ఉంది. లివర్ సమస్యలు నియంత్రణలోకి వస్తాయి. వీటిలోని పొటాషియం శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని ఉష్ణోగ్రత తగ్గుముఖం పడుతుంది. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలకు, వయసు పైబడిన వారికి ముంజలు మరింత మంచి ఆహారం.

**పొట్టు తీయకుండా తినాలి..!**

చాలా మంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది.



కొబ్బరిని ఇష్టపడే వారందరూ తాటి ముంజల్ని కూడా ఇష్టపడతారు. దీని రుచి లేత కొబ్బరి మాధుర్యాన్ని తలపిస్తుంది. అలసిన వేళ ముంజలు మహా శక్తినిస్తాయి. ఇంకెందుకు ఆలస్యం చేయకుండా ఈ వేసవిలో తాటి ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.



# వెలవెలపోతూ అటవీ ప్రాంతంగా దర్శనమిస్తున్న పల్లె ప్రకృతి వనాలు

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:**

బూర్గంపాడు మండలంలోని పలు గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు పర్యవేక్షణ లోపంతో నిర్లక్ష్యంగా గ్రామపంచాయతీ అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనాలుగా దర్శనమిస్తూ ఉన్నాయి. ఒక్కో గ్రామపంచాయతీలు పల్లె ప్రకృతి వనాలు నీటి కోసం నోరెళ్లబెడుతూ దీనంగా చూస్తున్న మొక్కలు ఒక్కొక్క గ్రామపంచాయతీ 8 లక్షల నుండి పైనే నిధులు వెచ్చించి మోటర్లు వేసి ప్రస్తుతం అవి తుప్పు పట్టి మూలన పడిన పరిస్థితి గోచరిస్తూ ఉంది...




అసలు పలు ప్రకృతి వనం ఎవరికోసం ఎవరి జోబులు నింపుకోవటం కోసం మొక్కల పేరిట మోటర్లు పేరిట నిధులు దుర్వినియోగం అయ్యాయా అంటే అవును అంటూ నిదర్శనంగా పలు ప్రకృతి వనాలు కనిపిస్తున్నాయి ఆ ప్రాంతాలలో మోటర్లు పనిచేయక మొక్కలకు నీరు అందక పలు మొక్కలు మృతి చెందిన పరిస్థితి ప్రస్తుతం పల్లె ప్రకృతి వనాల్లో కనబడుతూ ఉంది పలు ప్రకృతి వనాల్లో ఆనాడు గ్రామపంచాయతీలు మొత్తం పచ్చదనంతో ఉండాలని సదుద్దేశంతో అందించిన మొక్కలు సైతం అక్కడే ఎండిపోయిన పరిస్థితి కనిపిస్తూ ఉంది అంటే ఎంత నిర్లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులు ఉన్నారు ఎండిపోయిన మొక్కలు పల్లి ప్రకృతి వనాలు మొత్తం గడ్డి పిచ్చిముక్కలతో పేరుకుపోయి నిరుపయోగంగా తయారైన పకృతి వనాలే ప్రధాన సాక్షాలుగా కనిపిస్తూ ఉన్నాయి...

పల్లె ప్రకృతి వనం కానీ ఆనాడు నిధులు వెచ్చించి మొక్కలు ఎన్ని తెచ్చారు ఎవరికీ తెలియదు తెచ్చిన మొక్కలు ఎన్ని నాటారు ఎవరికీ తెలియదు ఆ ప్రాంతాల్లో ఎక్కువగా అడవిలో పెరిగే మొక్కలు ఎక్కువగా కనిపిస్తూ ఉన్నాయి తప్ప ప్రత్యేకంగా తెచ్చిన మొక్కలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయనేది నగ్న సత్యం...

ఆనాటి మొక్కలు తీసుకొచ్చే వ్యవహారంలో అవుతవుకులు జరిగాయని ముడుపులు ముట్టాయని విమర్శలు కూడా గట్టిగా వినిపిస్తూ ఉన్నాయి. అంతేగాకుండా కొన్ని ప్రాంతాలలో డ్రిప్పు పద్ధతిని కూడా ఏర్పాటుచేసి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అవి కూడా పనిచేయని పరిస్థితుల్లో మూలన పడిన దాఖలాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఏ పకృతి వనం పరిశీలించిన మొక్కలు ఎండిపోయి చుట్టూ పిచ్చి మొక్కలతో ఎడారిలాగా తలపిస్తూ ఉన్నాయి. కొన్ని ప్రాంతాలు అటవీ ప్రాంతాలలో ఏర్పాటు చేయటంతో అవి కూడా అటవీ ప్రాంతం లాగా కలిసిపోయి పల్లి ప్రకృతి వనాలు ఉన్నాయా అనే పరిస్థితి నెలకొంది...

పల్లె ప్రకృతి వనాలకు ఎన్ని నిధులు వెచ్చించారు వాటిలో మొక్కలకు ఎంత వెచ్చించారు ఫారెస్ట్ నర్సరీ ద్వారా ఎన్ని మొక్కలు తెచ్చారు గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటారు పలు ప్రకృతి వనాల్లో ఎన్ని మొక్కలు సంరక్షించారు గ్రామాల్లో ఎన్ని మొక్కలు సంరక్షించారు అనే క్రమంలో పూర్తిస్థాయిలో క్షేత్రంగా స్థాయిలో వివరాలు సేకరిస్తే గ్రామపంచాయతీల అవినీతి అక్రమాలకు చెక్ పడే అవకాశాలు కనిపిస్తూ ఉన్నాయి. పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మొక్కల ప్రేమికులు కోరుతూ ఉన్నారు...



హరితహారం పేరుతో ఎన్నో మొక్కలు నాటారు కానీ అవి ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని పరిస్థితి బూర్గంపాడు మండలంలోని 18 గ్రామపంచాయతీలో ప్రస్తుత పరిస్థితి కనిపిస్తూ ఉంది పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయిన మొక్కలతో అడవిలో ఉన్న అటవీ ప్రాంతం లాగా దర్శనమిస్తూ గ్రామపంచాయతీ పాలక అధికార యంత్రాంగం పనితీరుకు అద్దం పడుతూ ఉన్నాయి...

గ్రామాలు పచ్చదనంతో ఉండాలని గ్రామాల్లో నాటిన మొక్కలు సంరక్షించిన దాఖలాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయి రహదారుల్లో పెట్టిన మొక్కలకు రక్షణ లేదు పళ్ళు ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలకు సంరక్షణ లేదు ఇలా చెప్పుకుంటూ పోతే హరితహారం పేరు మీద నాటిన మొక్కలు లెక్కలు మాత్రమే కనిపిస్తున్నాయి కానీ ప్రస్తుతం అవి ఏ ప్రాంతంలో లేవనేది అందరికీ తెలిసిన నిజం పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

హరితహారంకు ఉపయోగించిన నిధులు పల్లి ప్రకృతి వనాలకు వినియోగించిన నిధులు సక్రమంగా ఖర్చు చేశారా లేదా ఎవరి జోబిల్లోకి వెళ్లాయి ఎవరు అవుతకులు పాల్పడ్డారు ఇవన్నీ కూడా తేలవలసిన అవసరం ఎంతైనా ఉందనేది ప్రతి ఒక్కరు 10 నుండి వినిపిస్తున్న మాట ఇకనైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు కోరుతూ ఉన్నారు

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు

**- ఎస్సై రాజమౌళి**

**- గుర్రాలకుంటలో అక్రమఇసుక రవాణా పై పోలీసుల దాడి**

**- ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**



*ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

మండల పరిధిలోని గుర్రాలకుంటలో సమీపంలో ని పాములేరు వాగు లో ఇసుక అక్రమరవాణా పై స్థానిక పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం గుర్రాల కుంట సమీపంలోని ముర్రేడు వాగు నుంచి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి 8 ఇసుక ట్రాక్టర్లు వాగులో ఉండగా వాటిని స్టేషన్ కు తరలించామని, అందులో మూడు ఇసుకలోడుతోను మిగిలిన ఐదు ట్రాక్టరులు ఇసుక నిపుకునేందుకు సిద్ధం గా ఉన్నట్లు తెలిపారు. ఒక ట్రాక్టర్ యజమాని పై కేసునమోదు చేయ డం జరిగిందని, మిగిలిన వారిపై పిటి కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలి పారు. సీతారాంపురం, పూసుగ్గూడెం పంచాయితీ నుంచి అక్రమంగా ఇసు క రవాణా చేసే ట్రాక్టర్ యజమానులను స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సి లింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి శ్రమించే నాయకుడు పోరిక బలరాం నాయక్

**- మాజీగ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి**

*భద్రాచలం, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి*



మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారి విజయాన్ని కోరుతూ భద్రాచలంలో సూ పర్ బజార్ సెంటర్ నందు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీని వాస్ రెడ్డి గారి నేతృత్వంలో ఇంటింటి ప్రచా రం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రజ లతో మమేకమవుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికారాన్ని చేపడితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ఐదు న్యాయాలు, అందు లో దేశ ప్రజలందరికీ ఉపయోగకరంగా పొందుపరిచినటువంటి అంశాలను ప్రజలకు వివరిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం కారణము ప్రజలేనని, ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా నిర్ణ యాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తుందని. కాంగ్రెస్ పార్టీ ప్రజా ధరణ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మెండుగా ఉండి పార్లమెంట్ అభ్య ర్థులుగా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూపా దేవి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*టేకులపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

నేడు మండలంలో సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ హెచ్. దేవా నాయక్ తెలిపారు. శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా టేకులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వర కు నిలిపివేయడం జరుగుతుంద తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**- కళ్యాణానికి విచ్చేయు భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించాలి**

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**



*భద్రాచలం, 12 ఏప్రిల్ ప్రజాజ్యోతి:*

ఏప్రిల్ 17 ,18 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, పట్టాబి షేకంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి, నియమించబడ్డ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకమునకు తీసుకోవలసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణమునకు విచ్చేయు భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తగినన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగే మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియ మించాలని, మెడికల్ క్యాంపులలో నియమించబడ్డ సిబ్బంది యొక్కఫోన్ నెంబర్లు వారి యొక్కలొకేషన్లు సంబంధిత డిఎంహెచ్వో దగ్గర ఉంచుకోవాలని, అలాగే సిబ్బంది యొక్క పేర్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. సంబంధిత ఆర్డీవో వివిధ పనులకు కేటాయించబడిన సిబ్బందికి డ్యూటీ పాసులు అందజేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారి కళ్యాణానికి వచ్చుచున్న మహిళలకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చాలని అన్నారు. భద్రాచలంలో ముఖ్యంగా పాలిచ్చే తల్లుల కు ప్రత్యేకంగా రెండు సెంటర్లు తప్పనిసరిగా ఏర్పా టు చేయాలని అన్నారు. భద్రాచలం పట్టణం లోని వీధులు, వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే లా సంబంధిత ఈవో గ్రామపంచాయతీ వార్డుల వారీగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని, అలాగే వారి యొక్క ఫోన్ నెంబర్లు దగ్గర ఉంచుకోవాలని, ముఖ్యంగా కళ్యాణం జరిగే ప్రదేశాలలో ఎప్పట కప్పుడు శుభ్రంగా ఉంచేలా తగినంత సిబ్బందిని నియమించాలని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు వారికి అవసరమైన సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసి మైక్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు ఆదేశించారు. వేసవి కాలం నడుస్తున్నందున కళ్యాణము మరియు పట్టా భిషేకానికి వచ్చే భక్తులకు మిషన్ భగీరథ ద్వారా లక్ష వాటర్ ప్యాకెట్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు అలాగే భద్రాచలం పట్టణంలో జనసంచారం ఎక్కువ ఉన్నచోట వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు సర ఫరా చేయాలని, మంచినీటి సరఫరా కొరకు 30 సెంటర్లు ఏర్పాటు చేసి అక్కడ ప్రతి సెంటర్కు ఉదయం సాయంత్రం రెండు షిఫ్టుల వారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మిషన్ భగీ రథ ఈ ఈకి ఆదేశించారు. కళ్యాణం మరియు పటా భిషేకమునకు విచ్చేయుచున్న విఐపి లకు ఐటిసి ద్వారా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ పాకెట్లు అలాగే ప్రెస్ వారికి భోజన సౌకర్యం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీసీ వారికి ఆదేశించారు. ఈఈ ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా కళ్యాణం తిలకించ డానికి వచ్చే భక్తులకు ప్రస్తుతం 100 టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని, అదనంగా తాత్కాలికంగా 150 టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పర్ణశాలలో 10 మరుగుదొడ్లు 10 బాత్రూంలు ఉన్నాయని, అదనంగా 05 బాత్రూములు, పది మరుగుదొడ్లు తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు అన్ని సరిగా ఉన్నవి, లేనివి పర్యవేక్షిస్తూ ఉండాలని దేవస్థానం ఈవో కు ఆదేశించారు. అది కారులు మరియు సిబ్బంది అందరూ కలిసి సమన్వ యంతో ప్రత్యేక బాధ్యత తీసుకొని వారికి అప్పగిం చిన పనులను సమర్థవంతంగా నిర్వహించి కళ్యా ణం మరియు పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తు లకు సహకరించి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డిఎంహెచ్ఓ శిరీష, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ తిరుమలేష్, డి డబ్ల్యూ ఓ విజేత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షరిపోద్దిన్ ,గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన అభిమానులు





*ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం అభిమానులు ఆయన స్వగ్రామమైనా గండుగులపల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందుకు 100 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, సంస్థకు ఇల్లందు నుంచే లాభాలు వచ్చాయని గుర్తు చేశారు. ఇల్లందు అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ నిధులు వచ్చేలా చూడాలని కోరారు. ఇల్లందు నుంచి ఖమ్మం రోడ్డు కోసం రూ. 36 కోట్లు కోటాయించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగాల పేరయ్య, గౌరీశెట్టి సత్యనారాయణ, ప్రభునాథ్, మల్లూరి శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు

*భద్రాచలం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:*

ఈరోజు జరిగిన స్థానిక కేకే ఫంక్షన్ హాలు నందు భిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అత్యవ సర సమావేశం భిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొండిశెట్టి కృష్ణ మూర్తి మాట్లాడుతూ భిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కులు భద్రాచలం మండలంలో పెట్టే సమావేశంలో మాకు సమాచారం అందించకుండా, మాకు ఏ విష యం చెప్పకుండా, వారు ఏర్పాటు చేసుకున్న ఏజెం ట్లతో పార్టీ కార్యక్రమాలు నడిపిస్తా ఉన్నందున , దానికి నిరసనగా మేము ఈరోజు ముకుమ్మడిగా భిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసిన వారు మండల ప్రధాన కార్యదర్శిగా కొండి శెట్టి కృష్ణమూర్తి,బీసీ సెల్ మండల అధ్యక్షులు చిం తాడి రామకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు గాడి విజయ్, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట్, అభ యాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్. రవికు మార్,డైరెక్టర్ ఒగ్గు రమణ, డైరెక్టర్ ఎం వి రమణ, కనకదుర్గమ్మవారి డైరెక్టర్ పొనుగుపాటి సీత మహిళా మండల అధ్యక్షులు జాస్తి గంగా భారతి మాజీ మహిళా మండల అధ్యక్షులు కేతినేని లలిత , మాజీ ఎంపీటీసీ మానే కమల,మాజీ ఎంపీటీసీ



జ్యోతి, మహిళా నాయకులు సాయి కుమారి, అనురాధ, సత్యవేణి, మైధిలి, బేబీ, శివపార్వతి, రమణ, సలోమి, అన్ని బూత్ కమిటీల ఇన్చార్జిలు, మండల కమిటీ ట్రెజరర్ కూరపాటి ప్రసాద్ రాజు, మోటార్ సైకిల్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రతాప్, భాను, బార్బర్ యూనియన్ మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్ ముకుమ్మడు రాజనామ చేస్తున్న ట్లుగా తెలియజేయునది.